## తన ప్రాణం పణంగా పెట్టి తోటివారి ప్రాణాలు కాపాడిన అతనికి దొరికిన ప్రతిఫలం....?

పోట్లూరు సుబ్రహ్మణ్యం

కథ

# ప్రాణం ఖరీదు

జీపు డ్రయివరు నారాయణ ఆరు బయట మంచంమీద పడుకొని, ఆకాశంలోని నక్షత్రాలకేసి చూస్తూ ఆలోచిస్తున్నాడు. ఇంట్లో నుంచి చిన్నపిల్ల మూలుగు దీనంగా వినిపిస్తూ ఉంది. మధ్యమధ్యలో 'అమ్మా అమ్మా' అంటూ కలవరిస్తోంది.


ప్రక్కనే ఉన్న నారాయణ భార్య 'నేనిక్కడే ఉన్నాను తల్లీ కదలకుండా పడుకో' అంటూ ఓదార్చి జోకొడుతూ వుంది. అయినా ఆ అమ్మాయికి అవేమీ వినిపించడం లేదు. తన మానాన తను పిలుస్తూనే ఉంది.

నారాయణ ఆలోచనలు ఒక దరికి రావడం లేదు. ఆఫీసరు మరుసటి రోజు విహారయాత్రకు ప్రోగ్రాం వేసాడు. తను సరేనని చెప్పి వచ్చాడు. తీరా ఇంటికి వచ్చి చూస్తే మూడేళ్ళ పిల్లకు నూటమూడు డిగ్రీల జ్వరం.

నారాయణ ఇంటికి రాకమునుపే అతని భార్య అత్తగారి సహాయంతో డాక్టరు దగ్గరకు వెళ్ళి వచ్చింది. రాత్రి భోజనం కూడ చేయలేదామె. నారాయణకు కూడా అన్నం సహించక కెలికి వదిలేసాడు. క్రమేణా ఆలోచనలతో ఎప్పుడో నిద్రలోకి జారిపోయాడు.

వేకువజామునే మెలకువ వచ్చిన నారాయణ లేచి చూసేసరికి కూతురు ప్రశాంతంగా నిద్రపోతూ కనిపించింది. భార్య అలసిపోయి అదే మంచం పట్టెమీద తల పెట్టి నేలమీద కూర్చుని నిద్రపోతూ ఉంది.

కాలకృత్యాలు తీర్చుకొని కూతురును డాక్టరువద్దకు తీసుకువెళ్ళాడు. డాక్టరు



పరీక్ష చేసి కొన్ని మందులు వ్రాసిస్తూ జాగ్రత్తగా వాడాలని చెప్పాడు. వాడడంలో ఏదయినా పొరపాటు జరిగితే జ్వరం తిరగబెట్టే ప్రమాదముందని కూడా చెప్పాడు అందులో భయపడాల్సిందేమీలేదని డాక్టరు చెప్పాక తాను బయలుదేరడానికి సిద్ధపడ్డాడు నారాయణ.

జీపు లాగి వదిలిన బాణంలా రివ్వున పోతోంది. జీయన్ టి రోడ్డు మీద ఎదురు వచ్చే వాహనాలకు దారి ఇస్తూ ముందు వెళ్లే వాహనాలను అతితెలివిగ్గా క్రాస్ చేస్తున్నాడు నారాయణ. అతని జీపులో ముం

వరుసలో ఆఫీసర్లు, అతని ప్రక్కనే హైదరాబాదు నుంచి వచ్చిన ఆయన స్నేహితుడు మోహన్‌రావు కూర్చొని వున్నారు కొద్దిదూరంలో జీపుని అనుసరించి వస్తున్న అంబాసిడర్ కారులో ముందుసీట్లో ఇద్దరు సెక్షనాఫీసర్లు. వెనుక సీట్లో ఇద్దరు అసిస్టెంటు సెక్షనాఫీసర్లు, ఒకస్టెనో కూర్చొని ఉన్నారు. జీపు వెనుక వైపు అడ్డంగా ఉన్న సీట్లలో కూర్చొని ఉన్న ఇద్దరు అటెండర్లు, నలుగురు గుమాస్తాలు జీపులో ఉంచిన వస్తువులు పడిపోకుండా రక్షణగా ఉన్నారు. ముందు సీట్లోని ఆఫీసర్లు, ఆయన స్నేహితుడి మధ్య జరిగే సంభాషణను మౌనంగా వింటున్నారు.

యాభయిమైళ్ళు జి.యన్.టి. రోడ్డు మీద ప్రయాణం చేసిన వాహనాలు తరువాత చీలి పడమటివైపు రోడ్డుమీదికి తిరిగాయి అది తారు రోడ్డే అయినా జి.యన్.టి. రోడ్డంత సాఫీగా వున్నగా లేదు రోడ్డుకు అటూ, ఇటూ చిన్న చిన్న తుమ్మ చెట్లు, ముండ్లపొదలు పెరిగివున్నాయి పదిమైళ్ళకో ఊరు కనిపిస్తూ ఉంది. ఊర్లు పెద్దవిగా ఉన్నా ఏమాత్రం నాగరికత లేనట్లు, ఆ గృహనిర్మాణం, వస్త్రధారణ తెలియజేస్తున్నాయి. పల్లెలు స్వయంపోషకాలు. కనుక అక్కడి ప్రజలకు పట్టణాలతో తప్పనిసరి సంబంధాలు ఉండవు తమకుకావలసిందేదో తామే పండించుకొని తింటారు. పురాతన నాగరికత వారి ఆచార వ్యవహారాలలో ఇప్పటికీ కనిపిస్తుంది.

రెండు వాహనాలు ఓ ముప్పావుగంట ఆ రోడ్డుమీద ప్రయాణించిన తరువాత అక్కడ్నుంచి చీలి ఉత్తరమువైపు ఫారెస్టులోకి దారితీశాయి చుట్టూ అడవి. మధ్యలో గతుకుల రోడ్డు ఒక వాహనం పోవడానికి మాత్రమే సరిపోతుంది. అప్పుడప్పుడూ కుందేళ్ళు అడవి పక్షులు పట్టేవాళ్ళు వలలతో, చేతుల్లో పెద్ద పెద్ద బుట్టలతో ఎదుర వస్తున్నారు. గోచీలు పెట్టుకున్న కోయవాళ్ళు నెత్తిమీద గంపలతో. ఏవేవో అడవి కాయలూ, దుంపలూ తెస్తున్నారు. జీపు కనిపించగానే రోడ్డుకు ఓ చివరికంటా జరిగి దారి ఇస్తున్నారు

కొద్దిసేపటికి జీపు కొండ ఎక్కడం మొదలుపెట్టింది. వెనుకనే కారు అంతా ఘాట్ రోడ్డు, మెలికలు తిరుగుతూ రోడ్డు కొండమీదికి పోతుంది ఒక మెలిక తిరిగి రెండో మెలిక చేరేసరికి ఎన్నో అడుగుల ఎత్తు పోతున్నారు క్రింద పెద్దపెద్ద మహావృక్షాలు చిన్నచిన్న మొక్కల్లా కనిపిస్తున్నాయి దూరంగా వున్న కొండలు పెద్ద పెద్దడబ్బాల్లా అగుపించసాగాయి మోహన్‌రావు. ఇంత అందమైన ప్రోగ్రాం వేసినందుకు ఆఫీసర్ని తెగ మెచ్చుకున్నాడు. కొద్దిసేపట్లో రెండు వాహనాలు కొండ చివర వున్న కాటేజీ చేరుకున్నాయి

"దండాలండీ దొరా!" అంటూ వచ్చాడు ఓ అరవై ఏళ్ళ వృద్ధుడు, వాహనాలు రెండూ ఆగీ ఆగగానే

“నేనిక్కడ వాచిమేననండీ!” చేతులు కట్టుకొని ఎంతో వినయంగా తనను తాను పరిచయం చేసుకున్నాడు మళ్ళీ.


వాచ్‌మన్ ముందుకు దారి తీయగా జీపులో వున్న ఇద్దరు అటెండర్లు ఓ స్కాచ్ ప్యాకెట్లు, బిర్యాని పొట్లాలు, లిమ్కా

పిపాలతో నిండివున్న ప్లాస్టిక్ బకెట్లను లోపలకు చేర్చారు

పెద్ద పెద్ద వెదురుబొంగులతో నిర్మించిన కాటేజి గుండ్రంగా విశాలంగా వుంది. పైన రెల్లు గడ్డి కప్పు దట్టంగా వేసివుంది. ఆ కాటేజీ వుండే ప్రాంతం విశాలమయిన కొండకొన. కాటేజీకి అన్నివైపులా చాలా ఖాళీ స్థలం వదలి చుట్టూ అయిదు అడుగుల ఎత్తున ముళ్ళతీగ కంచె చిక్కగా వేసివున్నారు. జీపులు, కార్లు మొదలయిన వాహనాలు వచ్చేందుకు మాత్రం కొండ మీదకి వచ్చే రోడ్డువైపు దారి వదలివుంది. దానికి తలుపుకూడా వుంది. రెండువైపులా కొయ్యలకు మధ్య బలమైన ఇనప తీగలతో అల్లినపడి రాత్రుళ్ళు అడవి జంతువుల ప్రమాదం లేకుండా ఆ ఏర్పాటు జరిగింది.

మోహనరావు ఆఫీసరు భుజం తట్టి, "నేను హైదరాబాదులో బిర్లా మందిర్, నెహ్రూ జూలాజికల్ పార్కు—ఇంకా ఎన్నో చూశానోయ్! పబ్లిక్ గార్డెన్స్‌కు రోజూ సాయంత్రం పోతుంటాను. కాని వాచురాలిటీ విషయానికొస్తే దీనిముందు అవన్నీ బలాదూర్. అలా చూడు, ఆ లోయలో ఇంతకుముందు కనిపించిన ఎత్తైన చెట్లు ఇక్కడనుంచి చూస్తుంటే ఒత్తుగా పెరిగిన పచ్చికలా వుందిగదూ! ఆ కొండ ఈ కొండతో పోటీపడినట్లు ఎంత ఎత్తుగా ఉందో! ఈ కొండమీది నుంచి ఆ కొండమీదకి రోప్ వే వేస్తే ఎలా ఉంటుందంటావు?" సంతోషంగా అన్నాడు.

"అద్భుతం...బ్రహ్మాండం...బ్యూటిఫుల్ అయిడియా" మెచ్చుకున్నాడు



ఆఫీసరు.

స్టెనో, గుమస్తాలు, అటెండర్లూ ఒక సమూహంగాచేరి ఓ వైపునుంచి ఆ కొండల సౌందర్యాన్ని చూస్తున్నారు. కారు డ్రయివరు, జీపు డ్రయివరు నారాయణ కందెకు అనుకొనే లోపలగా వున్న చెట్టు నీడన నిలబడి మాట్లాడుకొంటున్నారు ఆఫీసరు. ఆయన స్నేహితుడు ప్రకృతి అందాలతో బాటు, తమ చిన్ననాటి స్నేహాన్ని కూడా చర్చించుకుంటున్నారు. సెక్షను ఆఫీసర్లు, అసిస్టెంటు సెక్షను ఆఫీసర్లూ ఇంకోచోట నిలబడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు.

మధ్యాహ్నంవరకూ అంతా తిరిగి చూశారు మధ్యాహ్నం ఒంటి గంటకు బిర్యానీ ప్యాకెట్లు పంచుకొని తృప్తిగా తిన్నారు డ్రింక్స్ త్రాగి సాయంత్రం మూడు గంటలవరకు కాటేజీలో విశ్రాంతి తీసుకొన్నారు.

నెక్స్ట ప్రోగ్రాం అనుకొన్న ప్రకారం వ్యాలీకి పోవాలి ఆ లోయ చాల అందమైనదని, ఎక్స్‌కర్షన్‌లో తప్పక చూడవలసినదని చాలమంది చెప్పగా విని ఉన్నారు వాచ్‌మన్‌ని పిలిచి వివరాలడిగాడు ఆఫీసరు

"అయ్యాగారూ! మీరు అడికిపోవాలన్నారు కాబట్టి సెప్తున్నా. ఓ నాల్రోజుల్నుంచి పులి తిరగతుందని మాగూడెపోళ్ళు సెపుతున్రు. ఈ మద్దెన కొన్ని మేకలు మాయమైతే ఏటా అవి ఆరాతీసినంట. ఓ సోట మేక పుర్రెలు, బొమికలు కనిపించినయంట. పక్కనే పులి అడుగుజాడలు ఉండినయంటున్నారు"

"దేవుడోయ్! నిజంగానే పులి ఉందా" అరిచాడు ఆఫీసరు స్నేహితుడు వణికిపోతూ.

"మరేం బయంలేదండీ! దొరవారూ. మీరు పెందలాడ్నే ఎల్లి, సీకటిపడకముందే తిరిగొచ్చేయండి అసలు పులుందో లేదో సూసినోరు లేరుగదా" వాచ్‌మన్ సలహా ఇచ్చాడు.

"ఓ మోస్తరులావున్న వెదురు కర్రలున్నాయా" అడిగాడు ఆఫీసరు

"అడికేమండి ఎన్నిగావాలంటే అన్ని తాను"

వాచ్‌మన్ మనుష్ల్ని లెక్కపెట్టి పదిహేను కర్రల్ని కట్టగాకట్టి ఆఫీసరు ముందుంచాడు ఆఫీసరు వాటిలోంచి ఒక కర్రను చేతిలోకి తీసుకొని పరీక్షగా చూసాడు మూడు మీటర్ల పొడవుతో, అంగుళం వ్యాసార్థం ఉండి చాల గట్టిగా ఉంది.

"ఒరేయ్ పార్కుల్లో పులులైతే ఏం చేయవ్ ఇక్కడ ప్రకృతితో పాటు పులులు కూడా నాచురల్‌గా ప్రవర్తిస్తాయి ఎందుకొచ్చిన బెడదగాని ప్రోగ్రాంకాన్సిల్ చెయ్" భయం భయంగా అన్నాడు మోహన్‌రావు స్నేహితుడికి చాలాసేపు నచ్చచెప్పాడు ఆఫీసరు

వాచ్‌మన్ కలగజేసుకొని దూరంగా ఉన్న ఒక కొండను చూపిస్తూ, "ఆకొండ మీద నల్లమందు పెట్టి రాళ్ళు పగలగొడ్తారండీ. పగలూ, రేత్తిరీ అడనుంచి లారీల్లో కంకర తోలకపోతుంటారు. ఒక యేల ఈ అడివిలో పులులున్నా ఆ శబ్దాలకు అవి ఎప్పుడో వేరేఅడవుల్లోకి ఎల్లుంటాయండీ"

చెప్పాడు. అతను చూపించిన కొండ పైభాగంలో చెట్లు ఏమీ లేవు రాళ్ళు పగుల గొట్టి కంకరతోలుకపోవడంతో ఎత్తుగా కనిపిస్తూ ఎగుడుదిగుడుగా ఉంది.

"అలాగే! మేం పెందలకడ వేవచ్చేస్తాం ఏమయ్యా ఎక్కండి" అన్నాడు ఆఫీసరు ధైర్యంగా ఉండమన్నట్లు స్నేహితుడి భుజం తట్టి

అప్పటివరకు వాళ్ళ సంభాషణ మాత్రమే వింటూ వినయ విధేయతలు ప్రదర్శించిన స్టాపు కారులోను జీపులోను వారి వారి యథాస్థానాల్లో కూర్చొన్నారు. ఆఫీసరు, ఆయన స్నేహితుడు ఎక్కగానే వాహనాలు బయలుదేరాయి

ఇంతకుముందు వంకరటింకరలతో పైకి ప్రయాణంచేసిన వాహనాలు ఇప్పుడు అదే దారంట క్రిందికి వస్తున్నాయి. అతిజాగ్రత్తగా డ్రైవ్ చేస్తున్నాడు నారాయణ బ్రేకు ఫెయిలయిందంటే జీపు భయంకరమైన లోయలోపడి ముక్కలు ముక్కలై ఆనవాలులేకుండాపోతుంది. పైకిఎక్కి వెళ్ళేకంటే క్రిందికి దిగిరావడం ఎంతో భయం గొలుపుతూ ఉంది. కొండ అంచున ప్రయాణం [illegible] [illegible]లో అను[illegible] పెట్టినట్లుంది.

ఎన్నో మెలికల అనంతరం కొండదిగి సాఫీగా ఉండే మైదానంలో వేరే దారంట ప్రయాణించడంమొదలుపెట్టాయి గంటకు మూప్పైమైళ్ళకంటే ఎక్కువ వేగంపోలేకుండా ఉన్నాయి రోడ్డుకు అవైపు ఈవైపు ఉన్న మహావృక్షాలు గాలికి తలలూపుతున్నాయి చెట్లు ఎత్తుగా ఉన్నందున రోడ్డుమీద ఎండ కనిపించడంలేదు కొద్ది దూరం ఇలా ప్రయాణించిన వాహనాలు కొండ వెనకవైపుకి తిరిగి ఒక సమతల ప్రదేశంలో ఆగాయి అదే వాళ్ళు చూడాలనుకొన్న వాలీ

ఆ సమతల ప్రదేశం దాదాపు నాలుగు ఎకరాల వైశాల్యముంది మధ్యలో ఓ చిటి మడుగు వలయాకారంలో దానిచుట్టూ చెట్లూ చూడముచ్చటగా ఉన్నాయి మైదానం పూర్తి కాగానే చిక్కని అడవి మరలా ప్రారంభమవుతుంది. దాని చుట్టూ పెద్ద పెద్ద చెట్లు [illegible] చెట్లకు అల్లుకొని ఉన్న అడవి తీగెలు గురు తెలియని పూలతో నిండి ఉన్నాయి

## అపార్థం



"మన అమ్మాయి కుటుంబ నియంత్రణ పథకాన్ని పూర్తిగా అపార్థం చేసుకుందేమో అనిపిస్తోంది" అంది పార్వతమ్మ భర్త భీమారావుతో

"ఏం ఎందుకని" అడిగాడు భీమారావు

"నాకు ముగ్గురొద్దమ్మా... ఇద్దరు భర్తలు చాలు అంటోంది మాటి మా[illegible]కి" అంది పార్వతమ్మ

—కె వి స[illegible]నారాయణమూర్తి కొండపనుదం).

జీపులోని వారు, కారులోని వారు అందరూ దిగారు. ఆ వాతావరణానికి ఆ చల్లటి గాలికి అందరూ ముచ్చటపడ్డారు ఆనందంగా తలా ఒక వైపుకి పరుగెత్తారు ఆఫీసరు స్నేహితునికి మనసులోని భయం పోలేదు జీపులోని క్రరం వైపొకసారి తృప్తిగా చూసి. లోయ అందానికి మురిసిపోతూ లోయ అంచువరకూ వచ్చాడు

అటెండరు మునుస్వామి ఒక గంట గడిచిన తర్వాత అందరికీ బిస్కెట్లు పంచాడు బిస్కెట్లు తిని కాఫీ త్రాగారు కొంతమంది మైదానం మధ్యలో వున్న మడుగు దగ్గరకు వెళ్ళి ముఖాలు కడుక్కొన్నారు. ఆ లోయ అందాన్ని పరిశీలిస్తూ ఆ చెట్ల కొమ్మలు వీచే చల్లగాలికి ఆనందిస్తూ ఉన్నారు గంటలు గడచిపోతున్నాయి

ఇంతలో ఉన్నట్లుండి పులి గాండ్రింపు దిక్కులు పిక్కటిల్లేలా వినిపించింది. నిర్మలమైన ఆకాశంలో ఉరుము ఉరిమినట్లయ్యింది. అది తాము బయలుదేరి వచ్చిన కొండవారి ప్రక్కనే ఉన్న బండ మీద తాను ఎక్కడో వేటాడి తెచ్చిన అడవి జంతువును తింటూ భయంకరంగా గర్జించింది. ఉలిక్కిపడ్డారంతా అందరికీ వెన్నుపూసలోంచి సన్నని వణకు బయలుదేరింది. క్షణాలమీద ఎవరికి వారే ఒక నిర్ణయానికి వచ్చారు అందరి నిర్ణయమూ ఒకటే తమ ప్రాణాలు కాపాడుకోవాలి ప్రాణం ఖరీదు కట్టలేనిది. ఎవరి ప్రాణం వారికి తీపి ఇక్కడ ఆఫీసరు, అటెండరు ఇన్న తేడాలు లేవు ఒకరినొకరు నెట్టుకొంటూ, త్రోసుకొంటూ పడుతూ లేస్తూ కారువైపు పరుగెత్తారు

ఒడలంతా పుండ్లమయమై చీమూ, రక్తమూ కారుతూ, ముఖాన ముసిరే ఈగల్ని త్రోలుకొంటూ కాలం వెళ్ళదీస్తున్న కుష్టువ్యాధి గ్రస్తుడు కూడా ఇంకా కొన్నాళ్ళపాటు బతకాలనే కోరుకొంటాడు. అలాగే మృత్యువుకు కూడా పక్షపాతంలేదు భూమ్మీద నూకలుంటే దరిద్రుడ్ని కూడా ఎక్కువకాలం బ్రతుకనిస్తుంది కాలం తీరిపోతే వాడి ఐశ్వర్యమూ, అధికారంతో సంబంధం లేకుండా ప్రాణాల్ని గుప్పెట్లో పెట్టుకొంటుంది మృత్యువు అందరికీ కళ్ళముందు కనిపించే నిష్పక్షపాతమైన ధర్మదేవత మృత్యువొక్కటే

ఎక్కడో దూరంగా కూర్చొని కూతురు ఆరోగ్యం గురించి ఆలోచిస్తున్న నారాయణ పులిగాండ్రింపుకు ఉలిక్కిపడి లేచి నిలుచున్నాడు. దూరంగా పరుగెత్తుతున్న మనుషులు కనిపించారు అతని శరీరం నీళ్ళల్లో తడిసి ముద్దయిన కోడి శరీరంలా ఉంది నారాయణ అందరిలాంటి మనిషే. భయంతో వణకిపోతూ పరుగెత్తి అంబాసిడర్ కారుని చేరాడు అరడజను మంది కూర్చొనే ఆ కారులో మొత్తం పధ్నాలుగు మంది ఇరుక్కొని ఉన్నారు అందరూ ప్రాణాలు ఉగ్గపట్టి అతుక్కొని కూర్చొని ఉన్నారు ఆఫీసర్ని ఆఫీసరు స్నేహితుడ్ని ఓ ప్రక్కకునెట్టి మధ్యలో కూర్చొని ఉన్నారు అటెండర్లు ప్రాణం విషయంలో భేదాలు పనిచేయవు ఇప్పటి వరకు ఆహ్లాదంగా పిల్చిన ఆ చల్లనిగాలి ప్రస్తుతం వారికి కరువయ్యింది.

నారాయణ అంబాసిడర్ కారు డోరు లాగాడు. రాలేదు. భయంతో వణికిపోయే తనకు చేతుల్లో బలంలేదని తలచి, ఈ సారి ధైర్యం తెచ్చుకొని రెండు చేతులతో గట్టిగా లాగాడు. అయినా రాలేదు లోపల్నుంచి లాక్ చేసి ఉన్నారు నారాయణ తలుపు తీయమని అడిగాడు లోపల్నుంచి ఏ సమాధానమూ రాలేదు అందరి శరీరాలూ ఊబిలో కూరుకుపోయినట్టున్నాయి. భయంతో శరీరాలు బెమట్లు క్రక్కుతున్నాయి. బతికుంటే బలుసాకు తిని బతకవచ్చు అన్నట్లున్నాయి వాళ్ళ ముఖాలు వారిలో ఒకడైన తన తోటి డ్రయివరు, తలుపు తీయాలన్నా మిగతావాళ్లు తీయనివ్వరు ప్రాణంమీద తీపి మరి నారాయణ నమస్కారం చేసి ఎన్ని విధాల ప్రాధేయపడ్డా వాళ్ళేమాత్రమూ కరగలేదు గాలి కోసం వాళ్లు తీసి ఉంచిన గ్లాస్‌డోర్ సందులోంచి చేయిలోపలికి పెట్టాడు. లోపల్నుంచి అతని చేతిని బయటకు నెట్టేశారు.

ఇంతలో పులి అదే బండమీద కూర్చొని మరలా గాండ్రించింది కారు వైపు చూస్తూ. కారులో వాళ్ళంతా ఉలిక్కిపడ్డారు. నారాయణకు చావు తప్పదనుకొన్నారు. నారాయణకు ఇప్పటివరకు ప్రాణం మీద ఉన్న తీపి తెగింపు క్రిందికి వచ్చింది. హారను శబ్దం చేసినా, స్టార్టు చేసినా భయపడి పారిపోతాయని విన్నాడు

జీపుకు డోర్సు లేవు కనుక అందరూ కారులో కూర్చొన్నారు జీపుకు ఆ వైపు ఈ వైపూ ఉండే పట్టలు బిగిసి ఏ మాత్రం రక్షణలేకుండా ఉన్నాయి హారను ఇవ్వాలనే ఉద్దేశంతో జీపు వైపుకి వెళ్ళి ఫుట్‌పాత్ మీద కాలు పెట్టాడు. అంతే...

"నారాయణా..." కారులోంచి అరిచిన ఆ కొద్ది గొంతుకలూ లక్ష గొంతుకల్లా వినిపించాయి

"నారాయణా తొందరపడి జీపు స్టార్టు

## మాటను బట్టి సెక్స్




పరిశోధనలు రకరకాలు! లండన్‌లోని మానసిక వ్యాధుల సంస్థకు చెందిన డాక్టర్ జి విల్సన్‌గారికి ఓ వింతయిన ఆలోచన వచ్చింది. వెంటనే ఆ ఆలోచనకు క్రియారూపాన్ని ఇచ్చాడు ఇంతకీ ఆ ఆలోచన ఏమిటంటారా? "మాట్లాడే మాటను బట్టి పురుషుల్లో సెక్స్ వాంఛను గుర్తించవచ్చునా?" అనేది ఆయనగారి అనుమానం ఏకటాన అనేకమందని గమనించి ఆయనగారు ఓ పరిశోధన చేశారు చివరికి తేలిందేమిటంటే...హృదయంలోంచి చాలా గట్టిగా మాట్లాడే వారిలో సెక్స్‌వాంఛ చాలా ఎక్కువగా ఉంటుందట! అయ్యో! అదండీ సంగతి

—జూపిటర్

చేసి హారన కొట్టకు. అలాచేసినప్పుడే అది వెంటనే మనమీద పడి ముక్కలు ముక్కలుగా చీల్చి మనల్ని నంజుకొంటుందిరా" అన్నారు

"అయితే మరేం చెయ్యమంటారు నన్ను కార్లోకి రానివ్వండి"

"ఒరేయ్ అందరం ఇందులో పార్సెలు అయిపోయ్యాం రా. తలుపు తీసామంటే అందరం క్రిందికి దొర్లి పడతాం. ఎలాగోలా ఏదైనా చెట్టు ఎక్కి ప్రాణం కాపాడుకో. నీ ఒక్కడి కోసం అందరి ప్రాణాలు తీయకు..." ప్రాధేయపడ్డాడు ఆఫీసరు తలనిక్కించి

నారాయణ చెట్ల వంకి చూసాడు. ఒక్కొకటి ఆకాశమంతెత్తు ఉన్నాయి. ప్రాకడానికి వీలుకాదు పట్టుకొని ఎక్కుదామంటే పదడుగుల ఎత్తువరకూ ఒక్క కొమ్మలేదు. చిన్న చెట్టెక్కితే తన ప్రాణానికి ఏ మాత్రమూ భరోసాలేదు

"ఏమిట్రా నారాయణా ఆలోచిస్తున్నావ్ మా ప్రాణాలు కాపాడరా! రేపు మనిషికో వందరూపాయలు ఇస్తాం" ప్రాధేయపడుతూ అన్నాడు ఒక సెక్షనాఫీసరు

నారాయణకు అసహ్యం వేసింది వాళ్ళను చూస్తుంటే. తన ప్రాణానికి ఖరీదు కడుతున్నారు ప్రాణం ఖరీదు ఎంత? ఎవరయినా డబ్బు ఇస్తామంటే ప్రాణాలు పోగొట్టుకుంటారా! ఎందుకు వీరు తన ప్రాణాన్ని బలిఇచ్చి వాళ్ళ ప్రాణాల్ని కాపాడుకోవాలను కొంటున్నారు? వీళ్ళూ ఒక మనుషులేనా! వీళ్ళకు జాలి, దయ అనేవి లేవా అనుకొన్నాడు

మళ్ళీ గాండ్రమంటూ గర్జించింది పులి. జీపులో కూర్చొని డ్రైవింగు సీట్లోంచి చూసిన నారాయణ కళ్ళకు పులి ఓ రాక్షసిలా నరభక్షకిలా కనిపించలేదు. అందంగా కనిపిస్తూ ఉంది. ఆ గుండ్రని అందమైన తల పెద్ద కళ్ళు పొడవైన మీసాలు. నిక్క బొడుచుకున్న చెవులు. పొడవుగా బలంగా ఉన్న శరీరం. ఆ శరీరం మీద చారలు ఎంత అందంగా ఉంది అనుకొన్నాడు. పులులేకపోతే క్రూర జంతువులు కాకుంటే, ప్రస్తుత నాగరిక ప్రపంచంలో ప్రతి ఇంటిలోనూ పెంపుడు జంతువుగా కుక్కకు బదులు పులి దర్శనమిచ్చేదేమో అనుకొన్నాడు.

ఇటు తిరిగిన నారాయణకు కారులోని వారంతా చేయెత్తి దణ్ణంపెట్టారు వారి కోరిక ఒకటే. జీపు స్టార్టు చేయకూడదు. హారను కొట్టకూడదు తను ప్రాణం పోగొట్టుకొన్నా వారి ప్రాణాల్ని కాపాడాలి. కారణం తను చిన్న ఉద్యోగి. వాళ్ళ సబార్డినేటు కాలం గడిచే కొద్దీ సూర్యాస్తమయం కావొచ్చింది

ఇంతలో పులి తన వేట తినడం పూర్తి చేసి మళ్ళీ గర్జించింది. శరీరాన్ని ఒక్కసారిగా ముందుకు చాచి విదిలించి మళ్ళీ యథాస్థానంలో కూర్చొని కారువైపు చూస్తోంది. నారాయణ జీపు స్టార్టుచేసి వెళ్దామనుకొన్నా పులిని ఆనుకొనే ఉన్న దారంట వెళ్ళాలి. అది సెకండ్లలో దాడి చేసి తనను తినడం ఖాయం. కారులో ఉన్న వాళ్ళ ముఖాల్లో ప్రేతకళ కనిపిస్తూంది. నారాయణ వాళ్ళ వైపొకసారి అసహ్యంగా చూసి జీపు దిగాడు. వాళ్ళు ఇతడేం చేస్తాడా అని ఆతృతగా చూస్తున్నారు.

"మన దగ్గర జీపులో పెట్టిన కర్ర లున్నాయి. ఎలాగూ ప్రాణాలకు తెగించాం కాబట్టి తలా ఒక కర్ర తీసుకొని దాన్ని దాని కొడదాం" అరిచాడు నారాయణ ఆరి ఆశగా.

"నారాయణా అది పులి కనిపించక ముందు మాట. ఇప్పుడు మా చేతికి కర్ర ఇచ్చినా దాన్ని ఎత్తే శక్తి కూడా లేదు. భయంతో చస్తున్నాం. జీపులో వెనక వరుసలో ఎవరి అదృష్టం ఎలా ఉందో! మేమంతా పివృ క్షేమంగా బ్రతికి బయట పడాలనే దేవుణ్ణి కోరుతున్నాం!!" అని వరు స్నేహితుడు మోహనరావు ఎంతో వినయంగా పేము ఉక్కిపడేలా అన్నాడు. అందరూ అదే మంచిపని అన్నట్లు తలలు ఊపారు.

క్రమేణా చీకట్లు క్రమ్ముకోసాగాయి. నారాయణకు ఇప్పుడు ఒకటే మార్గం కనిపిస్తూ ఉంది. తను ఎలాగయినా ఇక్కడ నుంచి తప్పించుకోవాలి. ప్రస్తుతం తన ఆకలి తీరింది గనుక పులి విశ్రాంతిగా ఉంది. అయినా దాని దృష్టి ఇటే ఉంది. కొద్దిసేపటికయినా అక్కడనుంచి కదలి రాక మానదు. ఇక అక్కడ ఉండడం ఏ మాత్రమూ క్షేమకరం కాదని నిర్ణయించుకొన్నాడు.

జాగ్రత్తగా జీపు వెనక ఉన్న కట్టెలోంచి ఒక కర్ర తీసుకొన్నాడు. పులికి కనిపించకుండా జీపును, కారును అడ్డు చేసుకొని వెనుకకు, వెనకకు మైదానం అంతమయ్యేంత వరకు నడిచాడు. అక్కడ్నుంచి అడవి ప్రారంభమౌతుంది. కొండను ఆవైపు నుంచి దిగితే తాము ఇందాక వచ్చిన రోడ్డు చేరుకోవచ్చు. అక్కడ్నుంచి మెల్లగా ఊరికి చేరుకొంటే ఇక తన ప్రాణభయం తీరినట్లే. నారాయణ అస్తవ్యస్తంగా పెరిగిన ఆ చెట్ల మధ్య దారి చేసుకొని నడవసాగాడు. కొద్దిదూరం నడిచిన తరువాత అతనికి ఒక కాలిబాట దొరికింది! ఆ దొరికిన దారంట నడుస్తూనే ఉన్నాడు నారాయణ. దూరంగా పులి గాండ్రింపులు ఉండి ఉండి వినిపించ



పోగాయి.

చీకటి పడడం. వెన్నెల ఆకాశాన చోటు చేసుకోవడం జరిగింది. పండు వెన్నెల కాస్తోంది. అడవిలోంచి ఏవేవో ఊళలు, కూతలు, వింత వింత శబ్దాలు వినవస్తున్నాయి. నారాయణకు జీవితం మీద, మనుషుల మీద ఉన్న విశ్వాసం, నమ్మకం ఎప్పుడో పోయింది. తను బ్రతకడంకోసం అతవలి వాడి ప్రాణాన్ని ఎరగా వాడడానికి సందేహించడు మానవుడు ఈ సమయంలో. తనను ఏ క్రూర మృగం తిన్నా ఇంటిదగ్గర ఆమాకీ చెప్పేవాళ్ళు కూడా లేరు. అంతేందుకు క్రిందినుంచి ఏ పాము కరిచినా తనకు దిక్కెవ్వరు? చుట్టూ కొండలు మేరు పర్వతాల్లా ఉన్నాయి. వెన్నెల కాంతికి కొండలు పచ్చగా మెరుస్తున్నాయి. అడవి అంతా వింత సోయగాన్ని సంతరించుకొంది. అవన్నీ ఆనందించే స్థితిలో లేడు నారాయణ. చెట్ల కొమ్మల్లోంచి ప్రసరించే వెన్నెల ఆధారంగా నడుస్తున్నాడు.

నారాయణ ఎంత దూరం నడిచినా అది ముందుకు ఇంకా దట్టమైన అడవిలోకి దారితీస్తుందే కాని కొండమీద తను వచ్చిన ఘాట్ రోడ్డుకు తీసుకుపోతున్నట్లు లేదు. ఇక తాను కాలేజికి ఎలా పోగలడు? దారి వదలి ప్రక్కకు పోదామంటే చిక్కటి పొదలు. అస్తవ్యస్తంగా పెనవేసుకుపోయిన అడవి తీగెలు. ఎటూ పోవడానికి వీలులేదు. ఆ కాలి దారంట పోవలసిందే. అది మృత్యు గృహంలోకి తీసుకుపోయినా లేదా ఏదో ఒక ఊరికి తీసుకుపోయినా అంతా తన అదృష్టం.

అలా ఆలోచనలతో నడుస్తున్న నారాయణ ఎదురుగా పొదవెన్నెల్లో తళుక్కుమంటూన్న కళ్ళతో ఉన్న ఆ జంతువును చూసేసరికి కొయ్యబారిపోయాడు. నల్లగా ఉందది. తనకు ఇరవై గజాల దూరంలో దారిలో కూర్చొని ఉంది. కొంపదీసి అది ఎలుగుబంటో. తోడేలో కాదుకదా. ఎడమ చేతిలోని కర్రను కుడి చేతిలోకి మార్చుకొన్నాడు. ఆలోచిస్తూనే అది ఎందువల్లనో లేచి అడవిలోకి దారితీసి చెట్లలో మాయమయ్యింది. నారాయణ మధ్య మధ్యలో ఆగి ముందుకూ వెనక్కూ చూస్తూ పోతున్నాడు. ఏ క్షణంలో నయినా ఆ క్రూర జంతువు తనమీద దాడి చేయగలదని భయపడుతున్నాడు.

టైము చూశాడు నారాయణ. పదకొండయింది. అతను నడుస్తూనే ఉన్నాడు. కాలం జరిగిపోతూనే ఉంది. అతనికి ఆ బాటలోంచి చీలి ఎన్నో బాటలు కనిపించసాగాయి. కాని అతను ఆ బాటను వదలిపెట్టదలచుకోలేదు. కారణం ఆ చీలు బాటలన్నీ తను బయలుదేరిన స్థలానికే దారితీస్తే తన గతేం కాను. మళ్ళీ తదేక దీక్షతో నడవసాగాడు. ఇంతకు ముందు కనిపించిన పెద్ద పెద్ద చెట్లన్నీ మాయమై ఎత్తుగా గూడు కట్టుకొన్న పొదలు కన్పించసాగాయి. వెనక్కు తిరిగి పరీక్షగా చూసిన నారాయణ ఆశ్చర్యపోయాడు. కొండలు చాలా దూరంగా కనిపిస్తున్నాయి. అంతంత ఎత్తున్న చెట్లు ఇప్పుడు ప్రత్యేకంగా కనిపించక ఎత్తుగా పోసిన గడ్డి దిబ్బల్లా ఉన్నాయి. టైము ఒంటి గంటకు పదినిముషాలు తక్కువగా ఉంది. మనిషిని ప్రాణ

భీతి ఎంత పనినయినా చేయిస్తుంది తనకిప్పుడు పులి భయం తగ్గిపోయింది కాని ఇప్పుడు తను ఏ దిక్కుకు పోతున్నాడో అర్థం కావడం లేదు ఇలా తెల్లవార్లూ నడవాల్సిందేనా? ఒకవేళ ఈ బాటలోంచి ప్రక్కకు చీలుతున్న ఈ సన్నని దార్లు ఏదైనా ఊరికిగాని, గూడానికిగాని దారి తీస్తున్నాయా! ఎలా నమ్మడం?

చివరకు అదే దారంట అరగంట పైనే నడిచిన తర్వాత ఆశ్చర్యకరంగా అతనికొక తారు రోడ్డు కనిపించింది. తనకో దారి దొరికిందగదాని ఆనందించాడు నారాయణ కాని ఏం లాభం కుక్కకు టెంకాయ దొరికినట్లు రోడ్డున్నా వాహనం లేదు ఆ రోడ్డు కూడా ఏమంత రద్దీగా ఉన్నట్లు కనిపించలేదు తను పోవాల్సింది ఏదిక్కు? అంతా అడవి కాబట్టి దిక్కులు తెలుసుకోవడం కష్టంగా ఉంది. ఇక ఆలోచించడం అనవసరమనుకొని ఒక దిక్కుగా నడవసాగాడు ఇంతకు ముందు జీవితం మీద విరక్తి కలిగింది కనుక ఉదాసీనంగా నడిచాడు ఇప్పుడు జీవితంమీద ఆశ కలిగింది కనుక ఉత్సాహంతోనూ, వేగంగానూ నడవసాగాడు కడుపునిండా గాలి పీల్చి వదలుతున్నాడు. గుండె దడ తగ్గింది.

అతను ఒక అరమైలు నడిచాడో లేదో ఎదురుగా లైట్లు వేసుకొని వస్తూ ఆ వెన్నెల్లో ఒక లారీ కనిపించింది తనను భయంకరమయిన ప్రమాదంలోంచి తప్పించినందుకు మనసులోనే దేవుడికి ఎన్నో ముడుపులు కట్టి, లెక్కలేనన్ని కృతజ్ఞతలు చెప్పుకొన్నాడు లారీ తనను సమీపించేసరికి రెండు చేతులెత్తి ఊపుతూ రోడ్డుకు మధ్యగా నిలబడ్డాడు. లారీ కీచుమంటూ అతని దగ్గరగావచ్చి ఆగింది కాబిన్‌డోరు తెరిచి లోపలున్న క్లీనరు పైకి బాడీలోకి వెళ్ళాడు. అది కంకర లారీ నారాయణ లారీ కాబిన్‌లో ఎక్కి కూర్చొన్నాడు అది తన ఊరికే పోతుందని తెలుసుకొని చాల సంతోషించాడు

పులి అంత మందని చూసి కూడా పారిపోకుండా ఉండడ ఆశ్చర్యమనీ అలా ఉండడానికి కారణం తను ఆహారం అంటూ ఉండడమేనని వాటికీ మనుష్యుల్ని చూస్తే భయమనీ, వివరించాడు లారీ డ్రయివరు నారాయణ చెప్పిందంతా విని.



## ఉద్యోగం

"ఇరవయి వేలు లంచం యిచ్చి మీ వాడ్ని ఉద్యోగంలో పెట్టించావా? ఇంతకీ ఏ ఆఫీసులో" అడిగాడు శ్యామలరావు

"ఏంటీ కరప్షన్ డిపార్ట్‌మెంట్‌లో" చెప్పాడు ముకుందరావు

—పి వి రమణకుమార్ (చిలకలూరిపేట)

నారాయణ టౌను చేరగానే నైట్ డ్యూటీ చేస్తున్న పోలీసు ఇన్స్పెక్టరుకు జరిగిందంతా రిపోర్టిచ్చి ఇంటికి బయలుదేరాడు నారాయణకు ఇంతకు ముందులేని నొప్పులు ఇప్పుడు మొదలయ్యాయి. కాళ్ళలో అడుగుతీసి అడుగు వేయలేకున్నాడు. కాళ్ళు వాచిపోయి ఉన్నాయి. ఆ దారినే పోతున్న రిక్షాని ఆపి అందులో కూర్చొని ఇంటికి చేరుకొన్నాడు. పాప ఆరోగ్యం బాగుందని తెలుసుకొని నిద్ర ఉపక్రమించాడు కాని వళ్ళంతా నొప్పులు. కాళ్ళ తీపులతో తెల్లవార్లూ మూలుగుతూనే ఉన్నాడు.

మరుసటి రోజు సాయంత్రం నాలుగు గంటలప్పుడు, భార్యచేత కాళ్ళకు వేణ్ణీళ్ళ కాపడం పెట్టించుకొంటున్న నారాయణ దగ్గరకు వచ్చాడు అతని స్నేహితుడు రాఘవ. ఆ వేకువనే రిజర్వుడు పోలీసులు వ్యానులో ఆ ప్రాంతానికి వెళ్ళారని, పులి కనిపించలేదని, కారు తలుపులుతీసి చూస్తే అందులో అయిదుమంది స్పృహతప్పి పడి ఉన్నారని, స్పృహ తప్పిన వారిలో ఆఫీసరూ, ఆయన స్నేహితుడూ ఉన్నారని చెప్పాడు. మిగతా వాళ్లు కొన ఊపిరితో ఉండినారని చెప్పినాడు. అందరినీ హాస్పిటలులో చేర్చారని, ప్రస్తుతం అందరూ కోలుకొన్నారని, అయితే ఆఫీసరుమాత్రం జీపు డ్రయివరు మీద కోపంగా ఉన్నాడని విషయం చెప్పి వెళ్ళిపోయాడు రాఘవ. నారాయణ ఉదయమే రాఘవను పిలిచి విషయం కనుక్కు రమ్మని చెప్పటంతో, అతను అన్ని వివరాలు సేకరించాడు. వింటున్న నారాయణ రాఘవ చెప్పిన ఆఖరు మాటకు ఉలిక్కిపడి అలాగే ఉండిపోయాడు.

మరుసటి రోజు మిత్రుడు రాఘవ పేపరు పట్టుకొచ్చి చదవమని నారాయణకిచ్చాడు. అది చదివిన నారాయణకు చాలా గర్వంగా ఉంది. అందులో 'నారాయణ ధైర్య సాహసాలతో పులి దగ్గర నుంచి తప్పించుకొని వచ్చి తన ఆఫీసర్ను, ఆఫీసు స్టాఫుని కాపాడాడని, అతని సాహసానికి గుర్తింపుగా ఆగష్టు పదిహేనవ తేదీన ప్రెసిడెంటు ఢిల్లీలో ఇచ్చే సాహస వీరుల అవార్డుకు నారాయణ పేరును జిల్లా కలెక్టరు రెకమెండు చేసాడని' అందులో ఉంది.

అతని ఆనందం ఎంతో సేపు నిలవలేదు. అతను పనిచేసే ఆఫీసు అటెండరు ఒకడు సైకిలుమీదవచ్చి ఒక కవరందించాడు 'సంతకం పెట్టు' అంటూ లోకల్ డెలివరీ రిజిష్టరు తీసాడు. నారాయణ తన పేరు కెదురుగా సంతకం పెట్టి ఎడమచేతిలోని పేపరుతోబాటు కవరు పట్టుకొని కుడిచేత్తో ఆ కవరు చించాడు. అందులో 'ఆఫీసర్ని నట్టడవిలో ఉంచి, జీపు డ్రయివరు అయి ఉండీ బాధ్యతా రహితంగా తప్పించుకొని వచ్చాడు కనుక, ఇది ఉద్దేశ పూర్వకంగా చేసింది అయినందున, సంవత్సరం రోజులు ఉద్యోగంలోంచి సస్పెండు చేస్తున్నట్లు ఆఫీసరు ఇచ్చిన ఉత్తర్వులు ఉన్నాయి.

పాలిపోయిన ముఖంతో తలెత్తి చూసిన నారాయణకు గోడమీద ఎడమవైపు తగిలించిన కాలెండర్లోని విష్ణుమూర్తి చిరునవ్వు నవ్వుతూ అభయహస్తమిస్తూంటే, కుడివైపు యమపాశంతో ప్రాణాలు లాగుతూ ఉన్న యమ ధర్మరాజు కాలెండరూ గాలికి టపటపా కొట్టుకొంటూ ఒకేసారి దర్శనమిచ్చాయి.